



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


బుధవారం 23, అక్టోబర్ 2024 | పేజీలు: 04


# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే

## టీఎస్‌యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజేలో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు







నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:

తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్‌లో నిర్వహించారు. చందానగర్‌లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలిం మిగతా 2లో..






# ఈ నెల 26, 27న డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

- కే.జగదీష్ సి.ఐ తొర్రూర్ వివరాలు 02లో..

# గాంధీలో వసతులూ లేవు..

## సరైన వైద్యం లేదు..

- ఆసుపత్రిలో సౌకర్యాలకు ఇంకా ఎంతకాలం పడుతుంది?
- రెన్యువేషన్ పేరుతో కాలయాపన చేస్తున్న అధికారులు
- కనీసం తాగునీటి వసతిలేని గాంధీ హాస్పిటల్
- పేషెంట్ల ఇబ్బందులు • పనిచేయని బాత్రూములు
- ఏం చేయలేని పరిస్థితులలో రోగులు.. కుటుంబ సభ్యులు..






ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ :

సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో గత రెండు రోజుల నుంచి నీటి సరఫరా లేకపోవడంతో గాంధీలో చికిత్స పొందుతున్న రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బాత్రూంలో నీళ్లు లేక, త్రాగడానికి మంచి నీళ్ళు బాటిల్ కొన్నుకొని తాగే పరిస్థితి గాంధీ హాస్పిటల్ లో నెలకొన్నది అంటే ఎంత దౌర్భాగ్యస్థితిలో గాంధీ హాస్పిటల్ ఉందో అర్థం చేసుకోవచ్చు. వికలాంగులు వృద్ధులు అటెండర్లు నీళ్లు లేక బయటికి వెళ్లి మంచి నీళ్లు బాటిల్స్ కొనుకుంటున్నారు. రోజుకు రూ 300 వందల నుంచి రూ 500 వరకు ఖర్చు చేయాలసి వస్తుందాని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. మిగతా 2లో..





## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా
# పని చేస్తున్న టీయూడబ్ల్యూజే

(మొదటిపేజీ తరువాయి..)

గంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందు కు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**టీయూడబ్ల్యూజేలో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..**

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతిష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,పి లక్ష్మణ్ రావు సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు. మాభూమి,నీలగిరి వార్త రిపోర్టర్ లక్ష్మణ్ రావు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కారణంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.





## రైతు నేస్తం కార్యక్రమం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (నాగలిగిద్ద)-అక్టోబర్ 22:**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నగలిగిద్ద మండలంలోని మావినెల్లిలో రైతువేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు రబీ పంటల సాగు లో మెలకువలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిదంగా రైతుల పంటలను పరిశీలించి తాగు సూచనలు మండల వ్యవసాయ అధికారి వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ చారి ఏఈవో సంతోష్ పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో మునిసిపల్ కమిషనర్ ఆదిశేషులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులు ఏసీబీ వలలో చిక్కారు. 2023 లో నాలుగు వార్డులకు సంబంధించిన బిల్లులు చేసేందుకు కాంట్రాక్టర్ దగ్గర ఒక్కో బిల్లుకు 83,930 చొప్పున డిమాండ్ చేశాడు. దీంతో కాంట్రాక్టర్ మహబూబ్నగర్ లోని ఏసీబీ కార్యాలయాన్ని సంప్రదించగా ఏసీబీ డిఎస్పి శ్రీకృష్ణ గౌడ్ నేతృత్వంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు చేశారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు కాంట్రాక్టర్ కార్యాలయంలోకి వెళ్లి మున్సిపల్ కమిషనర్ ను కలిసి 20,000 ఇచ్చి బయటకి వచ్చాడు. ఆ తర్వాత ఏసీబీ అధికారులు కార్యాలయంలోకి వెళ్లి కమిషనర్ తీసుకున్న డబ్బులను పట్టుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కూడా మరికొందరు అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు డిఎస్పి కృష్ణ గౌడ్ తెలిపారు. కమిషనర్ ఆదిశేషులను బుధవారం హైదరాబాద్ లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో రిమాండ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## ఈ నెల 26, 27న డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 22:**



పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీసు వారి సౌజన్యంతో తొర్రూర్ సర్కిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26, 27వ తేదీలలో డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు సిఐ కే జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో కేటగిరి వన్ కింద 40 సంవత్సరాల లోపు వయసు గల వారు, కేటగిరి టు కింద 40 సంవత్సరాల పైబడిన వారు పాల్గొనవచ్చని, గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్, క్యాష్ మెమొంటో బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో గెలుపోటములు ఎంపైర్ డిసిషన్ ప్రకారమే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ బ్యాడ్మింటన్ పోటీలు 26వ తేదీ నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 25 వరకు నిర్ణయించినట్టు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల అభ్యర్థులు శివ 9493258369. రవి 9603488575 నంబర్లకు సంప్రదించవచ్చని కోరారు.

## రోగులకు సరైన వైద్యం లేదు.. ప్రజలకు వసతులు లేవు

(మొదటిపేజీ తరువాయి..)




గాంధీలో ఎంతో దుర్భరమైన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రోగులకు స్నానం చేయడానికి కూడా కష్టంగా మారిందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గాంధీ డాక్టర్ శేషాద్రికి ఫిర్యాదు చేసిన ఇంతవరకు పట్టించుకోలేదు రెండు రోజులు అవుతున్న నీళ్లు రాకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వానికి అధికారులకు కనువిప్పు కలవడం లేదని రోగులు వారి కుటుంబ సభ్యుల రోదన. విషయాన్ని వెంటనే సమస్య పరిష్కరించాలని రోగులు అధికారులను కోరుతున్నారు.



# పేకాట రాయుళ్లపై టాస్క్ ఫోర్స్ పంజా

**-పాలకుర్తిలో 12 మంది అరెస్ట్..!**
**-6గురు పరారీలో ఉన్నారు**
**-టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్ వెల్లడి**

నేటి ఫోకస్ న్యూస్/ పాలకుర్తి / అక్టోబర్ 22

పేకాట రాయుళ్ల స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు పంజా విసిరారు. పేకాట ఆడుతున్న 12 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని బమ్మెర గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్నారని పక్కా సమచారాం రావడంతో టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్ రైడ్ చేశారు. వరంగల్, హన్మకొండ, పాలకుర్తికి చెందిన 18 మంది నిందితులు పేకాట ఆడుతుండగా 12 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 1లక్ష 29 వేల 540 ల నగదు, 12 సెల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్ట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకుని పాలకుర్తి రెండో ఎస్సై లింగారెడ్డి కి అప్పగించారు. 6 గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు.





## పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 22




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో కొలువుదీరిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము వార్షిక బ్రహ్మోత్సవాల యొక్క వాల్ పోస్టర్ మరియు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈసారి నిర్వహించే ఆంజనేయ స్వామి దీక్షలు నవంబర్ రెండు నుండి డిసెంబర్ 15వ తారీకు వరకు దీక్షలతో ఆంజనేయ స్వామి మాలలు ధరిస్తారని అదేవిధంగా డిసెంబర్ 11 నుండి 15 వరకు ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి చైర్మన్ దశావత్ రాములు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు చాలా ఘనంగా నిర్వహించాలని అదేవిధంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మరియు ఆంజనేయ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థాన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లకు ఆలయ కమిటీ సిబ్బందితో పాటు అర్చకులకు తెలియజేయడం జరిగినది.

## గుండెపోటుతో వెలుగు సీసీ అధికారిణి నిర్మల మృతి

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 22



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని వంగూరు మండలంలో వెలుగు కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న అధికారిని నిర్మల (40) మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. నిర్మల మృతి చెందడం పట్ల పలువురు వంగూరు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు నిర్మల కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిర్మల మరణం బాధాకరమని చిన్న వయసులో నిర్మల మరణించడం వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. సేర్ఫ్ నాగర్ కర్నూల్ జేఏసీ నాయకులు నిర్మల మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో అభివృద్ధి గురించి సమావేశమైన ఆలయ కమిటీ



**– ముఖ్యఅతిథిగా హాజరైన చిక్కుడు అనురాధ**

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 22

శ్రీశైల ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం రంగాపురం గ్రామం ఆలయము నందు నూతనంగా ఏర్పాటైన ఆలయ కమిటీ శ్రీ బీరం మాధవ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన దేవస్థాన కమిటీ మరియు అర్చకుల సమావేశానికి దేవస్థాన కమిటీల సభ్యులు హాజరు కావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిక్కుడు అనురాధ విచ్చేసినారు దేవస్థాన కమిటీ తొలి మీటింగ్ నందు ఆలయానికి సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు బుకింగ్ కౌంటర్లు ఆన్లైన్ సిస్టం మరియు భోగమేశ్వరన్ పంచలింగాల గుడి పాత పనులు మరియు మంటపము మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలు వసతులు మరియు దేవాలయానికి వచ్చే భక్తులకు వివిధ మార్గాలలో ప్రచారం బోర్డులువివిధ అభివృద్ధి పనులను చర్చినారు దీని అమలుకై కృషి చేయుటకు తీర్మానించినారు కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ మాధవ రెడ్డి మరియు దేవస్థాన కమిటీ సభ్యులు మరియు ఆలయ సిబ్బంది అర్చకులు అందరూ పాల్గొనడం జరిగింది



## బ్రహ్మాచారి నీ సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 22

ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్, నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గారు ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సభలో భాగంగా వారి గెలుపు కోసం శ్రమించిన తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ%శీ%.వారిలో ఎన్నికల నియోజకవర్గ ఇ%శీ%న్చార్జిగా బాధ్యతలు నిర్వచించిన బ్రహ్మచారి నీ ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది బ్రహ్మచారి మాట్లాడుతూ..ఎన్నికలల్లో సహకరించిన టీం సభ్యులు తొర్రూరు మండల అధ్యక్షులు మద్దెల సురేష్,పెద్ద వంగార మండల అధ్యక్షులు గరిగంటి నవీన్, క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ ,రాయపర్తి ,గణేష్, వారు ప్రజా సమస్యను తన సమస్య గా భావించి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందిస్తున్న టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



అచ్చంపేట నియోజకవర్గం నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ అక్టోబర్ 22

అచ్చంపేట బాలుర సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాలలోని వాలీబాల్ అకాడమీ చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వాలీబాల్ శిక్షకుడు శివకుమార్ తెలిపారు. అండర్ 19 విభాగంలో ప్రవీణ్, శ్రీకాంత్ అండర్ 17 విభాగంలో వరప్రసాద్ సిద్దు ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభ చాటినట్లు తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ క్రీడాకారులను, శిక్షకుడిని శాలువాతో సత్కరించి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువత అవగాహన









**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు**

**– పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి**

అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 22

నాగర్ కర్నూలు జిల్లా గగ్గుల్ల పల్లి తేజస్విని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రూపకల్పన పై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రూపకల్పన ద్వారా నిరుద్యోగ యువత ఏ విధంగా స్వయం ఉపాధి ఏర్పరుచుకోవాలి,వారు ఆర్థికంగా ఎలా బలపడాలి, వారి వారి ప్రాంతాలలో ఎలాంటి పరిశ్రమలు నిర్మించుకోవాలి వాటికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది వాటికి ఎవరెవరు అర్హులు అనే అంశాల మీద అహగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగ అవకాశాలు కోసం సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది.యంగ్ ఇండియా స్కిల్స్ ద్వారా యూనివర్సిటీలో పలు రకాల కోర్సులు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా యూనివర్సిటీ ద్వారా కృషి చేస్తుంది.... ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మరియు శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాజేష్, కసిరెడ్డి నారాయణరెడ్డి, మెగా రెడ్డి, శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలు డిఆర్డిఏ ఐకెపి విద్యార్థి నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు...



# రేవంత్ రెడ్డి పై ఈటల ఫైర్





**ముత్యాలమ్మ దేవాలయం వద్ద అనేకమంది ప్రజల పైన కేసులు వేయడం సరైనది కాదు**

**తక్షణమే కేసును కొట్టివేయాలి లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాల్సిందే.**

**మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.**

ఫోకస్ న్యూస్, నాంపల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 22:

ముత్యాలమ్మ దేవాలయం వద్ద జరిగిన లాఠీచార్జీలో బీజేపీ నాయకులు హత్యాయత్నం చేశారని 109 సెక్షన్ కింద కేసులు పెట్టారని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామాని, అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలని, కేసులను విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇంత జరుగుతున్నా మేము చేతులు ముడుచుకొని కూర్చోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరిస్తున్నాను. మా ప్రజల పట్ల, సంస్థల పట్ల రేవంత్ రెడ్డి గారికి ఇంత ద్వేషభావం ఎందుకో సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రులను దించడానికి మతకల్లోలాలు సృశించి అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిందూ ప్రజల ఆత్మగౌరవం విశ్వాసాన్ని కాపాడడంలో విఫలమైంది. దుర్మార్గులను కట్టడం చేయటంలో విఫలమైంది. ఎంఐఎం పార్టీ అప్పీస్మెంట్ కోసం ఇవన్నీ చేస్తున్నారు. ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగి సమాజ హితం కోసం ప్రయత్నం చేయాలి లేదంటే సమాజం, చరిత్ర క్షమించదు. పోలీసులతోనే అన్ని కట్టడం చేస్తాను అంటే అది వెర్రిబాగులతనం అవుతుంది అని అన్నారు.



# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

**తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్**

**సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్**

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 22

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఎన్ని ప్రభుత్వా లు మారిన మా బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల నందు నీ పర్మనెంట్ చేసి అర్హులైన వారందరిని ప్రమోషన్లు ఇచ్చే విధంగా మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు నిర్ణయించాలని చనిపోయిన వ్యక్తి ప్లేసులో వాళ్ల భార్యకు,కొడుకులకు,కూతుర్లకు అదే ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60,63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్లకు ఆదేశించాలని తెలిపినారు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎమ్ఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య,యాకన్న, వెంకట్రాం నరసయ్య.,సోమన్న, శంకర్,వెంకన్న,రాజశేఖర్,శ్యామ్ బిక్షపతి, నరసమ్మ, చంద్రమ్మ. సుగుణమ్మ. రాములమ్మ,నాగలక్ష్మి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

# రా రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తేనేటి శేఖర్ రెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్:



తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తేనేటి శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి ప్రస్తుతం వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే రా రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల జిల్లాలోని రైస్ మిల్లర్లు, వ్యాపారులు, రైతులు, ఆయన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## వనపర్తి సీఐగా బాధ్యతలు చేపట్టిన మద్దెల కృష్ణ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మద్దెల కృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన నాగభూషణరావు హైదరాబాద్ లోని డీఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. హైదరాబాద్‌లో సిఐడి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించే కృష్ణ వనపర్తికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




## ఘనంగా శ్రీ శ్రీ మహంకాళి దేవాలయం 24వ హార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి సికింద్రాబాద్ అక్టోబర్ 22:**

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని గంగపుత్ర సంఘంలోనీ, శ్రీశ్రీ మహంకాళి దేవస్థానం అమ్మ వారి 24వ వార్షికోత్సవనీ ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమనీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, సంఘం అధ్యక్షుడు జనార్ధన్, నాయకులు దానయ్య, రాజు, సత్యనారాయణ, శ్రీరాములు, శివ, పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 22:**

పజా ప్రభుత్వం పేరిట ప్రజల సొమ్మును లూటీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గువ్వల బాలరాజు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళ వారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమ నికాంగ్రెస్ పార్టీ హామీల విఫలంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నా రని,గుప్తనిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరులు అక్రమాలకు కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అచ్చంపేటలో అభివృద్ధి శూన్యమ ని ఆయన ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వ హయంలో అచ్చంపేట నియోజకవర్గానికి ఎత్తిపోతల పథకం కోసం శంకుస్థాపన నిర్వహిస్తే ఆ శిలాఫలకాలు తొలగించి పనులను నిర్వహించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందో నని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిజంగా అచ్చంపేట ప్రజలపై ప్రేమ ఉంటే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. అమలు కాని పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, నిజంగా ప్రజా ప్రభుత్వం అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.మా ప్రభుత్వంలో మైలారం మైనింగ్ ను నిలిపివేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అడ్డగోలుగా మైనింగ్ త్రవ్వకాలు జరుపుతూ వేల కోట్లుదోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మైనింగ్ త్రవ్వకాలకు వ్యతిరేకంగా మైలారం గ్రామ ప్రజలు ధర్నాలు చేస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు. గుప్తనిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరులే అమ్రాబాద్ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో గుప్తనిధులు త్రవ్వుతూ అడ్డంగా దొరికిన వారిపై నేటికీ కూడా చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల. నరసింహ గౌడ్, స్థానిక, కౌన్సిలర్ రమేష్ రావు, పార్టీ సీనియర్ నాయకులు, కేటి తిరుపతయ్య, బల్మూర్ మండల సింగిల్ విండో చైర్మన్ జబ్బు. నర్సయ్య యాదవ్, పదర మాజీ జడ్పీటీసీ రాంబాబు నాయక్, ఉప్పునుంతల, చారగొండ మండలాల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, రవీందర్, నాయకులు శంకర్ మాదిగ, షేక్ ఖలీల్, గంట్ల సురేష్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.






## అమరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

**మహబూబాద్, ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి-అక్టోబర్ 22:**

పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వోత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి తెలియజేసారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.





## హామీల అమలుకు ప్రభుత్వంపై తిరగబడదాం

- వనపర్తిలో వేలాదిమంది రైతులతో ఈనెల 29న బిఆర్ఎస్ నిరసన సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న హరీష్ రావు
- నిరసన సదస్సును విజయవంతం చేద్దాం - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుదామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 29న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే నిరసన సదస్సుకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. మంగళవారం తన నివాసంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి హరీష్ రావు ద్వారా ప్రజలతో ఫోన్ లో మాట్లాడించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఎలాగైనా అధికారం చేపట్టాలనే తాపత్రయంతో ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజా సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చారని, అభివృద్ధి మాటే మరిచారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతోందని రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను కొనసాగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు 2500 పింఛన్ యువతులకు స్కూటీలు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం 4 ఆసరా పింఛన్ నిరుద్యోగ భృతి కెసిఆర్ కిట్టు తదితర హామీలు అమలు చేయకుండా మోసం చేసిన ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి అన్ని వర్గాల తో పాటు మహిళా రైతులను మహిళలను అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ నాయకులు బొలెమోని లక్ష్మయ్య కురుమూర్తి యాదవ్ రమేష్ గౌడ్ గంధం పరంజ్యోతి నందిమల్ల అశోక్ మాణిక్యం జాతృనాయక్ నాగన్న యాదవ్ బండారు కృష్ణ కంచ రవి ప్రేమనాథ్ రెడ్డి తిరుమల్ స్టార్ రహీం గులాం ఖాదర్ చిట్యాల రాము సూర్యవంశం గిరి తదితరులు పాల్గొన్నారు.